తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460


ఎడిటర్ : దర్గం వారిజారాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి ఆస్త్రం...

హైదరాబాద్
గురువారం
24 జూలై 2025
సంపుటి : 2
సంచిక : 343
పేజీలు : 8
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవేలేవు

- బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా తాత్సారం
- వెనకబాటుతనం ప్రాతిపదకిన గుర్తింపు
- పార్లమెంటులో ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ పెద్దలకు నివేదిస్తా
- ఢిల్లీలో మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ, **(తరంగాలు)** తెలంగాణ ప్రభుత్వం పంపిన బిసి రిజర్వేషన్ల బిల్ ఆమోదించకుండా కేంద్రం ఆలస్యం చేస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్య ఉపాధి అంశాలతో పాటు, స్థానిక సంస్థల రిజర్వేషన్ల రెండు బిల్లులను ఆమోదించడం లేదన్నారు. బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం బిల్లును ఆమోదించకపోతే, ఒత్తిడి తెచ్చేందుకు మా వ్యూహం మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవని.. మతాలు ప్రాతిపదిక కాదన్నారు. వెనుకబాటు తనమే తమ ప్రాతిపదిక అని స్పష్టం చేశారు. గురువారం ఉదయం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను

మిగతా 2లో

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

- ఇవి మనకు ప్రీ ఫైనల్ ఎలక్షన్లు
- కెసిఆర్ కీలకం కావాలంటే లోకల్ ఫైట్ గెలవాలి
- బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి నేతలు
- కండువా కప్పి ఆహ్వానిస్తూ శ్రేణులకు కెటిఆర్ దిశానిర్దేశం

హైదరాబాద్, **(తరంగాలు)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీకి మలుపు అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తమ పార్టీ సిద్ధమని కేటీఆర్ చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి ప్రీ ఫైనల్స్ లాంటివన్నారు. ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సన్నద్ధం కావాలని కూడా ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మళ్ళీ కేసీఆర్ కీలకం కావాలంటే.. స్థానిక సంస్థల ఎన్నికలు ముఖ్యమని కేటీఆర్ చెప్పారు. బుధవారం తెలంగాణ భవన్లో కేటీఆర్ పార్టీ శ్రేణులతో భేటీ అయిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. లోకల్ బాడీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దన్న కేటీఆర్.. పోటీచేసే అభ్యర్థులపై స్థానిక బీఆర్ఎస్ నేతలు ఏకాభిప్రాయానికి రావాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని, కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్న



అధికారులంతా అప్పుడు సెట్ రైట్ అవుతారని కెటిఆర్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు స్థానిక సంస్థల ఎన్నికలు

- మిగతా 2లో పేజిలో




## భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం

- వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం
- కూకట్‌పల్లిలో భారీగా ట్రాఫిక్ జామ్





## భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు

2లో

- వివరణ ఇవ్వడంలో ప్రధాని మోడీ విఫలం
- మండిపడ్డ విపక్షనేత రాహుల్ గాంధీ
- భారత్ -పాక్ మధ్య కాల్పుల విరమణకుకేంద్రం వివరణ ఇవ్వాలి



## వైద్యారోగ్య శాఖ పరిధిలో సాధారణ బదిలీలు

- ఉద్యోగసంఘాలకు
- మినహాయింపులపై స్పష్టత ఇవ్వాలి
- ఇటీవలి బదిలీలపై
- లెక్కలు తేల్చాలన్న మంత్రి సత్యకుమార్

## విశాఖతో నాకు మంచి అనుబంధం ఉంది

- నా వ్యాఖ్యలను కొందరు విమర్శిస్తున్నారు
- వారంతా కూపస్థ మండూకాలు మాత్రమే
- విశాఖలో హరిహరవీరమల్లు ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్





విశాఖపట్నం, **(తరంగాలు)**
తనకు విశాఖతో మంచి అనుబంధం ఉందని అగ్ర కథానాయకుడు, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. ఇదే విషయాన్ని చెబితే.. 'పవన్‌కల్యాణ్ ఎక్కడికి వెళ్తే అక్కడే పుట్టాను.. అక్కడే పెరిగాను అంటాడు' అంటూ కొందరు విమర్శిస్తుంటారని, అయితే వాళ్లంతా కూపస్థమండూకాలని,అంతకు మించి ఆలోచించలేరని **చురకలంటించారు.చురకలంటించారు.**

మిగతా 2లో

## మురికి వాడల పిల్లలకు ఉత్తమమైన విద్య

- ఫతేనగర్‌లో ఉద్భవ్ పాఠశాల ప్రారంభం
- ఐఐఎం పూర్వ విద్యార్థులను అభినందించిన సిఎస్

మిగతా 2లో



## పెట్టుబడులే లక్ష్యంగా కూటమి కృషి

- మెరుగైన సేవలు
- ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయని కొంతమందిలో ఆందోళన
- పారిశ్రామికవేత్తల సదస్సులో లోకేశ్



# ఎఐ ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ

(మొదటి పేజి (తరువాయి)

నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆదరణ 3.0 ద్వారా కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు- హోటల్ లో బుధవారం ఆయా జిల్లాల బీసీ సంక్షేమ శాఖాధికారులు, డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ముందుగా బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల నిర్వహణ తీరుతెన్నులను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ వివరించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా అడ్మిషన్లు పూర్తి చేయాలని స్పష్టంచేశారు. ముఖ ఆధారిత గుర్తింపు ద్వారా విద్యార్థుల హాజరులో ఆటంకాలు ఏర్పడితే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్య పరిష్కారించు కోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా నిర్దేశిరచిన లక్ష్యం మేర అడ్మిషన్లు పూర్తి చేయాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగానే గతం ప్రభుత్వం పెట్టిన డైట్ బిల్లుల బకాయిలు చెల్లించడమే కాకుండా, ఎప్పటికప్పుడు డైట్ బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. హాస్టళ్లలో రాత్రి సమయాల్లో హెచ్ డబ్ల్యూవోలు ఉండాలని స్పష్టంచేశారు. హాస్టళ్ల పనితీరు మరింత మెరుగుపడాలంటే నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. మంత్రిగా తాను అన్ని జిల్లాల్లో ఉన్న బీసీ హాస్టళ్లను, ఎంజేపీ స్కూళ్లను ఎప్పకటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు- వివరించారు.

# భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,జూలై23 భారత్ -పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 సార్లు చెప్పారని, దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా ? కానీ అలా చెప్పలేరు. అయినా అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్టు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు ? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడం లేదు. అది వాస్తవం అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్టు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధ విమానాలు కూలిపోయినట్టు- పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌డోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు- కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.

# పెట్టుబడులే లక్ష్యంగా కూటమి కృషి

అమరావతి,జూలై23: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మన మిత్ర ద్వారా మెరుగైన సేవలను కూటమి ప్రభుత్వం అందిస్తోందని ఏపీ విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. గతంలో ఎయిర్‌పోర్ట్ ఎలా ఒక ప్రాంతం రూపురేఖలు మార్చిందో చూశామని తెలిపారు. తెలంగాణ జీడీపీలో ఎయిర్‌పోర్ట్ వల్ల ఆదాయం 17శాతం నుంచి 18శాతానికి పెరిగిందని వివరించారు. ఏపీలో పెట్టుబడులు ప్రోత్సహించడమే లక్ష్యంగా పారిశ్రామిక వేత్తలతో బుధవారం విజయవాడలో సమ్మిట్ నిర్వహించారు. యూఏఈ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. భారత్- యూఏఈ ఆర్థిక సంబంధాల బలోపేతంపై మంత్రి నారా లోకేష్ ఈ సదస్సులో ప్రసంగించారు. క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతిలో గేమ్ చేంజర్ అవుతుందని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఎవ్వరూ క్వాంటమ్ గురించి మాట్లాడనప్పుడు తాము క్వాంటమ్ యూజ్ కేసుల గురించి మాట్లాడుతున్నామని తెలిపారు. ఏఐ మంత్రిని కలిగి ఉన్నా మొదటి దేశం యూఏఈ అని వెల్లడించారు. ఏపీ ఇప్పుడు ఏఐని అడాప్ట్ చేసుకుని హ్యాకథాన్‌లు నిర్వహిస్తోందని వ్యాఖ్యానించారు. ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయని కొంతమందిలో ఆందోళన ఉందని.. అయితే పారిశ్రామిక విప్లవం మరిన్ని ఉద్యోగాలు తెచ్చిందని అన్నారు. అలా ఏఐ కూడా చాలా ఉద్యోగాలు తెస్తోందని.. ఏఐ మనకు వే ఆఫ్ లైఫ్ అని చెప్పారు. దీన్ని బేసిక్ డ్రాఫ్టింగ్‌కు వాడతానని చెప్పుకొచ్చారు లోకేశ్. ఈ సమావేశం సారాంశాన్ని సమ్మరైజ్ చేయడానికి ఏఐని ఉపయోగిస్తున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం

హైదరాబాద్,జూలై23( రాష్ట్రంలో.. ముఖ్యంగా హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 3 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేయడంతో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ దాసరి హరిచందన, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, మెట్రో వాటర్ వార్క్స్, ట్రాఫిక్ అధికారులతో మంత్రి సమీక్షించారు.

ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు- చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేనేలేవు


(మొదటి పేజి (తరువాయి)

కలుస్తామని తెలిపారు.. సర్వే వివరాలు వివరిస్తామని స్పష్టం చేశారు. తమ తరఫున పార్లమెంట్ లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరతమన్నారు. అలాగే సర్వే కోసం జరిగిన పక్రియ పై కాంగ్రెస్ ఎంపీలకు వివరిస్తామని వెల్లడించారు. జనగణనలో కులగణన చేర్చాలని.. జనగణనలో కులగణన ఎలా చేయొచ్చు.. దేశానికి తెలంగాణ మోడల్ గా నిలిచిందో వివరిస్తామన్నారు. తాము చేసిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తమ కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు. కేంద్రం రిజర్వేషన్లను ఆమోదించాలని.. అందుకే కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు. అవసరం అయితే కూటమి నేతలను కూడా కలుస్తామని చెప్పారు. సోషల్ జస్టిస్‌కు అందరూ సహకరించా లని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గుజరాత్, యూపీ, మహారాష్ట్రలో ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి. అక్కడ ముస్లిం రిజర్వేషన్లు తొలగించి బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి. బీజేపీ నేతలు వితండ వాదం చేస్తున్నారు. ఒక ఇంటర్వ్యూలో ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని అమిత్ షా అన్నారు. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా..? కేంద్రం తక్షణమే బిల్లును ఆమోదించాలి. సర్వేను శాసన సభలో ప్రవేశ పెట్టి పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం ఇచ్చాం. వ్యక్తుల వ్యక్తిగత వివరాలను బహిరంగ పరచలేదు. 3.9 శాతం ప్రజలు తమకు ఏ కులం లేదని డిక్లేర్ చేశారు. ఎక్స్పర్ట్స్ కమిటీ- ఇచ్చిన రిపోర్ట్ ను రోడ్ పై పెట్టలేం. ఫస్ట్ క్యాబినెట్ ముందు పెట్టాలి. శాసన సభలో ప్రశ్నిస్తే.. సమాధానం చెప్తాం. అడిగిన వివరాలు ఇస్తాం. పబ్లిక్ డొమైన్ లో పెట్టేటప్పుడు.. అన్ని న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తాం. క్యాబినెట్‌లో చర్చించి, శాసన సభలో ప్రవేశ పెడతాం. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవు. మతాలు ప్రాతిపదిక కాదు. వెనుకబాటు తనమే మా ప్రాతిపదిక. బీజేపీ తొండి వాదన చేస్తోంది. తమ దగ్గర రీసెర్చ్ అండ్ అనాలసిస్ వివరాలు ఉన్నాయని సిఎం వివరించారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

ఫ్రీ ఫైనల్ లాంటివని, కేటీఆర్ టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని గెలిపించుకోవాలని పార్టీ క్యాడర్‌కు సూచించారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ వారిని పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి ఎగిరితన్నే దున్నపోతును తెచ్చుకున్నట్టు- అయిందని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని కేటీఆర్ చెప్పారు. ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇవాళ తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందన్నారు. మీసేవ కార్యాలయాల్లో ఇచ్చే రేషన్ కార్డులను జారీచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద సభల్లో గప్పాలు కొట్టుకుంటున్నాడని విమర్శించారు.

# ప్రతిష్టాత్మక సంస్థల పెట్టుబడులు




ద్వారా 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సందర్భంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన సబ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్ ... సమావేశంలో ఆయా పెట్టుబడులు గురించి వివరించారు. ప్రతిష్టాత్మక సంస్థల రాకతో విశాఖ ఖ్యాతి మరింతగా పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ పెట్టుబడులపై ఆయా సంస్థలతో జరిపిన చర్చలు, వాటి స్థితిగతులు, బలాబలాలు వెల్లడించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ... భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలని అన్నారు. విశాఖలో భూమి లభ్యత తక్కువగా ఉందని... ఇప్పటికే అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ సహా అనేక సంస్థలకు భూములు ఇస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో విశాఖకు వచ్చే సంస్థలకు అనువైన భూమిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. మౌలిక వసతుల సమస్యలు రాకుండా ప్రణాళికలు అమలు చేయాలని సిఎం ఆదేశించారు. పూణె, బెంగుళూరు వంటి పట్టణాల్లో ట్రాఫిక్, మౌలిక సదుపాయాల సమస్యలను ఈ సందర్భంగా అధికారులు ప్రస్తావించగా... అటు-వంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. విమానాశ్రయం-రైలు కనెక్టవిటీ-, హైవే రోడ్లు, మెట్రో వంటి వాటిపై ముందస్తు ప్రణాళికలతో అధికారులు పనిచేయాలన్నారు. పూణె, బెంగుళూరు వంటి చోట్ల నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మన దగ్గర తలెత్తకుండా చూడాలన్నారు. కంపెనీలను ఏర్పాటు- చేయడంతో పాటు- సామాన్య ప్రజలు ఆయా ప్రాంతాల్లో నివసించడానికి అవసరమైన ఎకో సిస్టం కూడా ఉండాలనే విషయాన్ని గుర్తుపెట్టుకుని ప్రణాళికలు అమలు చేయాలని సిఎం అన్నారు. సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ.15,000 కోట్ల పెట్టు-బడులు... 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,500 కోట్ల పెట్టుబడులు పెడుతుండగా, 25,000 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-ఎండాడలో రూ.1,250 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 15,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమి-టె-డ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. తద్వారా 10,000 ఉద్యోగావకాశాలు వస్తాయి. సిఫీ -టెక్నాలజీస్ ప్రముఖ ఐటీ- కంపెనీలలో ఒకటి. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ -టె-క్నాలజీకి సంబంధించి సొల్యూషన్స్, సర్వీసెస్ ప్రొవైడర్‌గా పనిచేస్తుంది. సిఫీ -టె-క్నాలజీస్ లిమి-టె-డ్ రూ.3,621 కోట్ల టర్నోవర్, సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమి-టె-డ్ రూ.1,114 కోట్ల టర్నోవర్ కలిగివుంది. రెండు ప్రాజెక్టులుగా వివిధ దశల్లో ఏపీలో తమ సంస్థను ఏర్పాటు- చేయనుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తుంది. సత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ రెసిడెన్షియల్, కమర్షియల్ ఐటీ-, ఐటీ-ఈఎస్ పార్కులకు సంబంధించిన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడంలో అనుభవం ఉంది. ప్రస్తుతం 8 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న సత్వా... 80 మిలియన్ చదరపు అడుగుల మేర కార్యాలయ సముదాయాలను నిర్మిస్తోంది. కపిల్ గ్రూపునకు చెందిన బీవీఎం ఎనర్జీ, రెసిడెన్సీ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ విశాఖలో మినీ స్మార్ట్ టెక్ సిటీ ఏర్పాటు- చేయనుంది. గ్రేడ్ ఏ ప్లస్ ఆఫీస్ స్పేస్, కోవర్కింగ్ స్పేస్, ఎంప్లాయీ రెసిడెన్సెస్ వంటివి ఏర్పాటు- చేయనుంది. కపిల్ గ్రూపు సంస్థకు గతంలో ఫైనాన్సియల్ సర్వీసెస్, స్టార్ హోటల్స్, ఐటీ- పార్క్స్ నిర్మాణంలో అనుభవం ఉంది. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ డిజైనింగ్, ఎస్టాబ్లిషింగ్, జీసీసీ ఆపరేటింగ్‌లో మార్కెట్ లీడర్‌గా ఉంది. ఇండియాతో సహా పోలాండ్, యూఏఈలో కూడా కార్యకలాపాలు సాగిస్తోంది. లక్షా 50 వేల మంది ఉద్యోగులతో ఉన్న 12 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ సముదాయం కలిగిఉంది. కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకూ జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల్లో 113 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో పారిశ్రామిక రంగానికి చెందిన 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగలో 11, ఐటీ-లో 11, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు చెందిన పెట్టు-బడులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి.

# వైద్యారోగ్య శాఖ పరిధిలో సాధారణ బదిలీలు

అమరావతి,జూలై23 :వైద్యారోగ్య శాఖ పరిధిలో జరిగే సాధారణ బదిలీల్లో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు మినహాయింపులిచ్చే విషయంపై స్పష్టత ఇవ్వాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇటీవల సాధారణ బదిలీల పక్రియ ముగిసిన నేపథ్యంలో ఈ అంశంపై లెక్కలు తేల్చాలని ఆయన కోరారు. మంత్రిత్య శాఖ పరిధిలో ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీల్లో నియమాల మేరకు 7,100కి పైగా వివిధ స్థాయిల్లో వైద్యులు, అధికారులు, ఇతర సిబ్బంది బదిలీ అయ్యారు. బదిలీల పక్రియలో భాగంగా 800కి పైగా సిబ్బంది వారివారి స్థానాల్లో కొనసాగారు. ఇందులో సింహ భాగంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమతమ స్థానాల్లో కొనసాగుతున్నారు. జిఎడి మార్గదర్శాల ప్రకారం గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఒకే చోట 9 సంవత్సరాలు కొనసాగవచ్చు. ఈ సాకుతో వారు ఒకే చోట సుదీర్ఘకాలంపాటు- కొనసాగడంపై పలు అభ్యంతరాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఈ విషయంపై అమలులో ఉన్న నియమాలు, మార్గదర్శకాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఇవి దుర్వినియోగం కాకుండా చూసేందుకు తగు ప్రతిపాదనలను రూపొందించాలని మంత్రి సత్యకుమార్ ఉన్నతాధికారుల్ని ఆదేశించారు.

# విశాఖతో నాకు మంచి అనుబంధం ఉంది




చురకలంటించారు.తన పేరే పవన్ అన్న ఆయన.. అంతా ఉంటానని అన్నారు. పవన్‌కల్యాణ్ కీలక పాత్రలో నటించిన పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' విశాఖలో ప్రీ-రిలీజ్ వేడుక జరిగింది. ఈ మూవీ జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా విశాఖతో నాకు మంచి అనుబంధం ఉంది. నటనలో ఓనమాలు ఇక్కడే దిద్దుకున్నా. నా గురువు సత్యానంద్ ఉత్తరాంధ్ర ఆటాపాట నా గుండెల్లో అణువణువునా నింపేశారు. ఆయన వద్ద నటన కాదు.. ధైర్యంగా ఎలా ఉండాలో నేర్చుకున్నా. ఆయన నాకు జీవిత పాఠాలు నేర్పారు. చిన్నప్పటి నుంచి నాకు కోరికలు ఉండేవి కావు. అన్యాయం జరిగితే ఎదురుదాడి చేయాలని అనిపించేది. సినిమాలు చేయాలని, డబ్బులు సంపాదించాలని ఎప్పుడూ అనుకోలేదు. ఒక అభిప్రాయాన్ని చెప్పాలనుకున్నప్పుడు ధైర్యంగా చెప్పాలని సత్యానంద్ నేర్పించారు. అన్నయ్య, వదినలు నన్ను నమ్మారు. వాళ్లే నాకు కనిపించే దైవాలు. నటన కన్నా కూడా నాకు సినిమా మేకింగ్‌పై ఆసక్తి ఏర్పడింది. నేను ఏ సినిమా చేసినా ఒక టెక్నీషియన్‌గా ఆలోచిస్తా. అందుకే నిజ జీవితంలో ఏం చేయగలనో అదే నా సినిమాల్లో చేస్తానని అన్నారు. మనం ఈ సినిమా గురించి మాట్లాడుకుంటున్నామంటే దర్శకుడు క్రిష్ కారణం. ఆయనే ఈ కథను తీర్చిదిద్దారు. అంతేకాదు, 20-30శాతం షూటింగ్ కూడా ఆయనే పూర్తి చేశారు. వ్యక్తిగత కారణాలతో ప్రాజెక్ట్ నుంచి తప్పుకొన్నా, జ్యోతికృష్ణ ఈ మూవీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. నేను చేయాల్సిన పని మాత్రమే చేస్తా. ఫలితం దేవుడికి వదిలేస్తా. గతంలో నియంతృత్వ పోకడలు కలిగిన వ్యక్తుల్ని ఎదుర్కొన్నామంటే అది మీరిచ్చిన ప్రోత్సహమే కారణం.

జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
గురువారం 24-7 -2025

# పెండింగ్ బిల్లులుడీఏలను వెంటనే విడుదల చేయాలి

**కొల్ల మహిపాల్ రెడ్డి పి ఆర్ టి యు జనగాం జిల్లా అధ్యక్షులు**



జఫర్గడ్ ప్రతినిధి, జులై 23,(తరంగాలు): మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తిమ్మంపేట ఉప్పుగల్లు కునూరు జఫర్గడ్ పాఠశాలలో పి ఆర్ టి యు టి యస్ సభ్యత్వం 2025 26 సంవత్సరం గాను ఉపాధ్యాయుల నుండి పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర సభ్యత్వమును తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గతంలో జేఏసీ ఒప్పంద ప్రకారం ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జఫర్గడ్ మండల పిఆర్టియు అధ్యక్షులు సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి రామారావు,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మిరియాల రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుందూరు సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు సోమయ్య,మండల అసోసియేట్ అధ్యక్షులు తౌటం వెంకటేశ్వర్లు,మహిళా అధ్యక్షురాలు త్రివేణి, మహిళా కార్యదర్శిశోభారాణి, జిల్లా మహిళాఉపాధ్యక్షురాలు శివరాణి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**పిడిఎస్ యు నాయకులు కొక్కిరేణి గోపి.**




పాలేరు ఆర్సీ,23జూలై (తరంగాలు )
విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు.కూసుమంచి మండల పిడిఎస్ యు నాయకులు కొక్కిరేణి గోపి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలు,కంసలి తండా, కోక్యాతండా ప్రాథమిక పాఠశాలలను బంద్ చేయించారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,ఎంఈఓ,డిఈఓ పోస్టులను తక్షణమే భర్తీ చేసి,అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని తెలిపారు.ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రవేశపెట్టి, నిధులు కేటాయించాలని, పెండింగ్ మెస్ బిల్లుల చెల్లించాలని కోరారు.గురుకులాలలో ఆ శాస్త్రీయంగా తీసుకువచ్చిన సమయపాలనను మార్చాలని,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలన్నారు.పెండింగ్ స్కాలర్ షిప్స్,ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేసి విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని చెప్పారు.విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తుందని,ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు సురేష్,వినయ్,తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కార్మిక సంఘం మూడవ మహాసభలు విజయవంతం చేయాలి



జఫర్గడ్ ప్రతినిధి, జులై 23,(తరంగాలు): ఈనెల 26 తేదీన పాలకుర్తిలో జరిగే తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా మూడవ మహాసభలు జయప్రదం చేయాలని జఫర్గడ్ మండల కేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరించిన ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు అనే బోయిన బిక్షపతి, సోమ నరసయ్య అనబోయిన సంపత్, భాష బోయిన సుధాకర్, భాష బోయిన అనిల్ కాట కృష్ణ .ఈ కార్యక్రమంలోని పాల్గొన సభ్యులు కుక్కల సారంగం, సందీప్ ,తాళ్ల పెల్లి ఉపేందర్, రాజశేఖర్, కొమురెల్లి, కుక్కల చందర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్**



విద్యారంగ నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్ అన్నారు.బుధవారం కేసముద్రం మండలంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాల, కల్వల టీఎస్ పాఠశాలలను తరగతులు బహిష్కరించి బంద్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న నేటికీ విద్యా శాఖ మంత్రిని కేటాయించకపోవడం అనేది చాలా బాధాకరమని, ఈ దేశానికి రేపటి భావి భారత పౌరులు విద్యార్థులే కాబట్టి వాళ్లకి కావాల్సినటువంటి మౌలిక సదుపాయాల్ని కల్పించాలన్న వారి సమస్యల పరిష్కారం కావాలన్నా విద్యాశాఖ మంత్రి అనే వాళ్ళు ఉండాలి కానీ మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి దగ్గరనే విద్యాశాఖ విద్యాశాఖను పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు పడుతున్న సమస్యలను పరిష్కరించకపోవడం చాలా విచారకరమని అన్నారు. నేడు రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని,అదేవిధంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి ఎంఈఓ, డీఈవో, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయలేదని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మూత బడిన ప్రతి ప్రభుత్వ పాఠశాలను ఓపెన్ చేయాలని,
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు,రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020ని రద్దుచేసి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నుండి తీర్మానం పంపాలని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని,రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్ జరగకుండా ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు పర్యవేక్షించాలని, పెండింగ్లో ఉన్నటువంటి మిస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ముదురకోల అనిల్, పవన్ కళ్యాణ్, తోట విగ్నేష్, నిరుటి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# విధ్యాసంస్థలు విజయవంతంగా బంద్ జరిగాయి




జఫర్గడ్ ప్రతినిధి, జులై 23,(తరంగాలు): విద్యారంగ సమస్యలను పరిస్థరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన విద్యాసంస్థలు లో భాగంగా జఫర్గడ్ మండల కేంద్రంలో పలు పాఠశాల బంద్ కు ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యాకన్న రాథోడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాము పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు యాకన్న రాథోడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాము మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 19 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికి వదిలేయడం సరైనది కాదు అని అన్నారు.పేద పడకు బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్న విద్యాసంస్థలకు గత సంవత్సరాల తరబడి రావాల్సిన స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ 8 560 కోట్ల బకాయిలు పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి అనేక రకాలైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.కాలేజీ యాజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్ ఇస్తామని చెప్పడంతో విద్యార్థులు పై చదువులకు వెళ్లలేక వారి భవిష్యత్తులు నాశనం అవుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం మన ఊరు మనబడి అనే కార్యక్రమం పెట్టి ప్రభుత్వ వైద్య సంస్థల్లో ఉన్న ముద్రాసయాలను మరుగుదొడ్లను వంటశాలను పాత బిల్డింగ్లను కూల్చివేసి కొత్తవి కడుతామని చెప్పి వదిలేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీ వేసి కనీసం విద్యార్థులకు అందించవలసిన ముద్రశయాలు గ్రూప్ డోర్లు అయినా నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు బయటికి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.అమ్మాయిలు అబ్బాయిలు బయటికి వెళ్లడం వల్ల అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అసంతృప్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో భవనాలు మరుగుదొడ్లు వంటగదిలను వెంటనే వినిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని అలానే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలు చట్టాల ప్రకారం ఏ ఒక్క ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు నడవడం లేదని ఎవరికి వారే ఇష్టానుసారుగా ఫీజులు దండాలు చేస్తున్నారని అన్నారు.కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజులు నియంత్రణ చట్టాన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల్లో పకడబందిగా అమలు చేయాలని అన్నారు. అలాగే ప్రతి మండలాలలో ఖాళీగా ఉన్నఎం ఈ ఓ పోస్టులను భర్తీ చేయాలని ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాలు అమలు చేయాలని పెళ్లి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు నాలుక సదుపాయాలు కల్పించే నిధులు ఇవ్వాలని పెండింగ్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని హత్య భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు సంత భవనాలు నేర్పించాలని గురుకులాలను ఆశస్త్రీయంగా తీసుకువచ్చిన నేపాలనను మార్చాలని బెస్ట్ అలవెన్స్ స్కీం నిన్నే విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాసులు ఇవ్వాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్ నేచురల్ పోస్టులు భర్తీ చేయాలని ఎన్ ఈ పి 2020 తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నేను మెదల రాబోయే రోజులలో విద్యార్థులు ఏకం చూసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు సెక్రెటరీ ముట్టడి జరిపే అవకాశాలు ఉన్నాయని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అర్జున్, శ్రీకాంత్, నవీన్, తరుణ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సుమన్ ,హరీష్ పవన్,రుత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి లో సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ



చెన్నారావుపేట జులై 23
(తరంగాలు)చెన్నారావుపేట మండలంలోనిఉప్పరపల్లిగ్రామకాంగ్రెస్అధ్యక్షులు వట్టె.తిరుపతి రెడ్డి. ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకున్న వారికి మంజూరైన సి. ఏం. ఆర్. ఎఫ్. చెక్కులను అనుమాండ్ల. క్షినారాయణ 60,000, కత్తి.సాంబయ్య49,000, కుక్కల .సమ్మక్క 18,000 వారికి మంజూరైన చెక్కులనుచెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట.రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారుఈ సందర్బంగా వట్టె.తిరుపతి రెడ్డి మాట్లాడుతూనేడైనా,ఏనాడైనా పేదలఆరోగ్యంగురించిఆలోచించింది కాంగ్రెస్ పార్టీ అనికొనియాడారు.
స్థానికశాసనసభ్యులుదొంతి.మాధవరెడ్డి. నాయకత్వంలో నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందాన్నారు, గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం పది సంవత్సరాలు కాలయాపన చేసిందే తప్ప ఏ ఒక్క పేదవాడికి కూడా సరైన న్యాయం జరగలేదు అని విమర్శించారు కానీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఏర్పటైనా సంవత్సరన్నార కాలంలో ప్రజలకు అవసరమైన ఎన్నో మంచి పనులు చేసిందనిఆనందంవ్యక్తంచేశారు,త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామంలో అధిక మెజారిటీతో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల యువ నాయకుడు వట్టి శ్రీనివాస్ రెడ్డి. మండల ఉపాధ్యక్షులుపెరుమాండ్ల.మల్లారెడ్డి, కాసాని రమేష్. గుల్లపల్లి.రమేష్, సీనియర్ నాయకులు బల్గురి.నరేందర్ రెడ్డి,బొమ్మెర.కొమ్మాలు,పులి.సారయ్య,మహమ్మద్.రహీముద్దీన్,పెండ్లి.ప్రభాకర్,నవిండ్ల.కొమ్మాలు,నవిండ్ల .స్వామి, సీ.ఎం.ఆర్.ఎఫ్. లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎమ్మార్వో ను కలిసిన మార్కెట్ డైరెక్టర్ బాబు



జఫర్గడ్ ప్రతినిధి, జులై 23,(తరంగాలు): మండలం ఎమ్మార్వోగా నూతనగా వచ్చిన రాజేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా స్టేషన్ఘన్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇల్లందుల బాబు చాలువాతో సంస్కరించడం జరిగింది. వీరితోపాటు జిల్లా నాయకులు తాటికాయల బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు



చెన్నారావుపేట జులై 23 (తరంగాలు)చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామ మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సిద్దేన రమేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేపించి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ, మండల నాయకులు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ నాయకులు మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి,
జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, బ్లాక్ ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, మొగిలి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉప రాష్ట్రపతి తొలగింపు పిరికి పంథా చర్య..

### బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబొయిన రమేష్ యాదవ్..



చెన్నారావుపేట జులై 23 (తరంగాలు)భారత అత్యున్నత పదవి రాజ్య సభ చైర్మన్ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ ని బిజెపి ప్రభుత్వం తొలగించడం పిరికి పంథా చర్య అని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్. ఖడించారు. ..ప్రస్తుత ఉప రాష్ట్రపతి ని రాజకీయ దురుద్దేషంతోనే తొలగించడం జరిగిందని ఆయన అన్నారు.. త్వరలో జరిగే బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఓడిపోతుందని గ్రహించి ప్రస్తుత ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కి ఉప రాష్ట్రపతి పదవిఇవ్వడానికిసి ద్ధమయ్యారు..కానీ అత్యున్నతస్థాయి పదవిని అకస్మాత్తుగా తొలగించడం బి జె పి ఎన్డీయే ప్రభుత్వ వక్ర బుద్ధికి నిదర్శనమని ఆయనఅ న్నారు..ఇండియాకూటమిదేశంలోబలపడుతున్న నేపథ్యంలో ఎన్డీయే ప్రభుత్వం ప్రధాని మోడీ పిరికి పంథా ఆలోచన చేస్తున్నడని అన్నారు...భారత దేశంలో ఎన్డీయే ప్రభుత్వం త్వరలో కుప్ప కూలుతుందనే భయంతో మోడీ నియంతృత్వ పాలనకు శ్రీకారం చ.చుట్టాడని బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబొయిన రమేష్ యాదవ్ అన్నారు.

## కలకొండ గ్రామ అభివృద్ధికి పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహాయం చేస్తా

### చింతపల్లి వెంకటయ్య గౌడ్.



జులై 23 తరంగాలు ప్రతినిధి కలకొండ గ్రామంలో జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో చింతపల్లి వెంకటయ్య గౌడ్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రెండు నోట్స్ బుక్కులు రెండు పెన్నులు వెంకటయ్య గౌడ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.వెంకయ్య గౌడ్ మాట్లాడుతూ కలకొండ గ్రామ అభివృద్ధికి పాఠశాలల అభివృద్ధి కొరకై తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ చేస్తానని వెంకటయ్య గౌడ్ సూచించడం జరిగింది.అదేవిధంగా కలకొండ గ్రామ ప్రజలందరూ తమకు సహకరిస్తే కలకొండ గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామ అభివృద్ధిని అత్యున్నతమైన స్థాయిలో ఉంచాలని ప్రత్యేకంగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమాల్లో గొర్రె హనుమంత రెడ్డి.గొర్రె రామ్ రెడ్డి.బూరెల సుమన్ గౌడ్. బచ్చమోని మల్లేష్ యాదవ్.. చింతపల్లి మల్లేష్ గౌడ్.నరసింహ గౌడ్.డొంకి సాయిలు.
డొంకి సైదులు.. నాగిళ్ల మాసయ్య. మేకల సైదులు. బూరెలశీను.అ ంబోజునరసింహ.కావలి బుచ్చయ్య. ఎండి జాంగిర్. ఎండి జాఫర్. తాండ్ర మల్లేష్. గోరంట్ల వెంకటయ్య. గోరంట్ల సురేష్. డొంకి రాజు. నక్కరికంటి యాదయ్య. నక్కర కంటి వెంకటయ్య. నాయిని నాగేష్. సముద్రాల వెంకట యాదవ్. మహిపాల్. బాలమోని యాదయ్య. కలకొండ గ్రామ ప్రజానీకం భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది..

# మహిళల చిరు నవ్వులే ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వాదాలు

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల
- మహిళల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు
- ఉచిత బస్సు ప్రయాణంతో సగటున మహిళకు నెలకు 3 వేల రూపాయల వరకు ఆదా
- మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు



ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై 23(తరంగాలు) ఖమ్మం: మహిళల చిరు నవ్వులే ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వాదాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా ఖమ్మం నగరం క్రొత్త బస్టాండ్ లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రవ ంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,అ దనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఆర్టిసి ఉచిత బస్సు ప్రయాణం పట్ల మహిళల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనిత,జ్యోతి అనే మహిళలు,శ్వేత అనే విద్యార్థిని తమ కుటుంబానికి ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల నెలకు 3 వేల రూపాయల వరకు ఆదా అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ...ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలకపాత్ర పోషించిన శ్రీమతి సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో డిసెంబర్ 9 న మహాలక్ష్మి పథకం క్రింద ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు.చిన్న ఉద్యోగాలు,వ్యాపారాలు చేసే మహిళలకు ఉపయోగకరంగా ఉచిత బస్సు ప్రయాణ పథకం ఉందని,20 నెలల కాలంలో ప్రభుత్వం ఈ పథకంపై 6700 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేసిందని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో పాటు ఆర్టీసీ సంస్థ నిలబడేందుకు ఈ పథకం ఉపయోగ పడిందని అన్నారు.మహిళల చిరు నవ్వులే ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వాదాలని అన్నారు.500 రూపాయల గ్యాస్ సిలిండర్,ఇం దిరమ్మ ఇండ్లు వంటి పథకాలు కూడా మహిళల పేరు మీదే అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.మహిళల ఆశీర్వాదం ఉంటే అన్ని పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని మంత్రి తెలిపారు.మన రాష్ట్రంలో అమలు జరిగిన తీరును పరిశీలించి పక్కన రాష్ట్రాలలో ఉచిత ఆర్టీసీ బస్సు పథకం ప్రారంభమవుతుందని,మన తెలంగాణ దేశానికే ఆదర్శవంతంగా నిలిచిందని అన్నారు .సజ్జనార్ ఆధ్వర్యంలో ఆర్టీసీ సమర్థవంతంగా పని చేస్తుందని అన్నారు.పాత బస్టాండ్ రద్దీ అవుతుంటే గత పాలకుల హయాంలో తానే కొత్త బస్టాండ్ నిర్మాణానికి రూపకల్పన చేశానని,వ ఎల్టీప్లెక్స్,ఫుడ్ కోర్టు,ఇతర సౌకర్యాలతో ఏర్పాటు చేయాలి అనుకున్నామని అన్నారు.
ఖమ్మం నగరంలో అవసరమైన సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని,హైదరాబాద్ కు దీటుగా కేబుల్ బ్రిడ్జి నిర్మాణం పనులు జరుగుతున్నాయని అన్నారు .ఖమ్మం ఖిల్లా రోప్ వే నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టామని,సాయంత్రం సమయంలో ఆహ్లాదంగా గడిపే విధంగా ఖిల్లా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.గతంలో లకారం చెరువు అభివృద్ధి చేస్తే చాలా మంది అడ్డు పడ్డారని,నేడు అక్కడ సాయంత్రం చాలా కుటుంబాలు ఆహ్లాదంగా గడుపుతున్నాయని,అదే స్థితిలో ఖమ్మం ఖిల్లా,వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు.ఖమ్మం నగరంలో మెడికల్ కళాశాల,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాలయాలు,స్వామి నారాయణ విద్యాలయం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ప్రజలు ఖమ్మంలో ప్రశాంతంగా జీవించేలా సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు.నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ...గత 20 నెలల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మహిళలు 200 కోట్ల సార్లు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేశారని,అనేక మంది వివిధ పనులపై పల్లెల నుంచి పట్టణాలకు వస్తున్నారని,మహిళలకు నెలకు డబ్బులు మిగులుతున్నాయని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు,క్యాంటీన్ ఏర్పాటు,ఇతర వ్యాపారాల కల్పనకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని అన్నారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ... చిన్న చిన్న వ్యాపారాలు,ఉద్యోగాలు చేసే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మంచి స్వాతంత్ర్యం,కొత్త అవకాశాలు కల్పించిందని, మహిళలు నెలలో కొంత డబ్బులు ఆదా చేయడం వల్ల కుటుంబ స్థితిగతులు మెరుగుపడు తున్నాయని అన్నారు.ఆర్టిసి బస్సు ప్రయాణం వల్ల మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం లభిస్తుందని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించడంలో కృషి చేస్తున్న ఆర్టీసీ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల కలిగిన లాభాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలిచిన వారికి,మహిళా ప్రయాణికులకు బహుమతులు అందజేశారు.మం జూరైన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు .అనంతరం గతంలో మూలగూడెం గ్రామస్థులకు ఇచ్చిన వాగ్దానం మేరకు మంత్రివర్యులు అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ,మహిళలతో కలిసి ఖమ్మం బస్ స్టాండ్ నుండి మూలగూడెం వరకు క్రొత్తగా బస్ సౌకర్యం కల్పించి,అదే బస్ లో ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా,ఖమ్మం ఆర్టీసీ రీజనల్ మేనేజర్,అర్బన్ తహసిల్దార్ సైదులు,ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య భారత ముద్దుబిడ్డలకు ఘనంగా నివాళులర్పించిన నేతాజీ సేవా సమితి బాధ్యులు



మహబూబాబాద్,ప్రతినిధి, జులై.23, (తరంగాలు) నేతాజీ సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు, మాట్లాడుతూ జూలై 23,భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగిన రోజు. బుధవారం ముగ్గురుమహ నీయులనుస్మరిం చుకోవాల్సిన అవసరం ఉంది. వారు మన దేశ స్వాతంత్ర్య పోరాటానికి అమూల్యమైనసేవలు అందించారు.లోకమాన్య బాల్ గంగాధర్ తిలక్, భారతస్వాతంత్ర్యఉద్యమంలో తొలితరం నాయకుల్లో ఒకరు. ఆయన 'స్వరాజ్యం నా జన్మహక్కు నేను అది సాధించుకుంటాను' అన్న నినాదం యావత్ భారతాన్ని ఉద్యమితంచేసింది.చంద్రశేఖర్ ఆజాద్ 'నేను ఆజాద్గా పుట్టాను ఆజాద్గానే చస్తాను' అనే మాటలతో యువతలో జ్వాలరగిలించారు.కెప్టెన్ లక్ష్మీ సేహగాల్ నేతాజీ ఐఎన్ఏ లో 'ఝాన్సీ రాణి రెజిమెంట్'కు నాయకత్వంవహించిన గొప్పస్వా తంత్ర్యస మరయోధురాలు .భారతస్వాతంత్ర్య పోరాటంలో మహిళల బలాన్ని ప్రపంచానికి చూపిన వీరనారి.అని సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలోనేతాజీసేవాసమితిఉపాధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఉప కార్యదర్శి కురియావుల గంగాధర్, కోశాధికారి మైసా రోహిత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనగిరి లక్ష్మీనారా యణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓబ్బి లిశెట్టి రామకృష్ణ, ఆర్గనైజింగ్ కన్వీనర్ సామశ్రీనివాస్ ,చిటిమల్ల రఘు ,మాజీ సైనికులు కొమ్ము కేశవరావు తదితరులు పాల్గొన్నారు.


## ప్రాణాలు హరిస్తున్న గడ్డి మందుపై నిషేధం విధించాలి

- క్షణికావేశంలో పారాక్వాట్ తాగి ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు
- వారి సంఖ్య ఆందోళన కలిగిస్తోంది
- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి



ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై23(తరంగాలు) ఖమ్మం: తెలంగాణ రాష్ట్రంలో పంటల సాగులో కలుపు నివారణకు వినియోగించే అత్యంత విషపూరితమైన పారాక్వాట్ అనే గడ్డి మందును క్షణికావేశంలో తాగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని.. కేంద్ర ప్రభుత్వం దీనిని నిషేధించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. బుధవారం 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావించారు.వైద్య చికిత్సలో విరుగుడు లేక తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రాణాలు కోల్పోతున్న రైతులు,వ్యవసాయ కూలీలు,యువకుల సంఖ్య ఆందోళన కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.60కి పైగా దేశాల్లో నిషేధంపారాక్వాట్ పై 60 కి పైగా దేశాలు నిషేధం విధించాయని తెలిపారు.దీని వినియోగంతో పర్యావరణానికి కూడా ముప్పు పొంచి ఉందని,గోధుమలు,పప్పు ధాన్యాలు వంటి ప్రధాన పంటల్లో ఈ గడ్డి మందు అవశేషాలు గుర్తించారని,ప్రజల ఆరోగ్యానికి కూడా హాని పొంచి ఉందని పేర్కొన్నారు. పారాక్వాట్ కు ప్రత్యామ్నాయ మందును అందుబాటులోకి తెచ్చి.. క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని..ఈ సందర్భంగా కేంద్ర రసాయనాలు,ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాను కోరారు.గడ్డి మందు నిషేధంపై కేంద్రం తీసుకునే నిర్ణయాత్మక చర్య మన వ్యవసాయాన్ని, సమాజ గౌరవాన్ని నిలబెడతాయని ఎంపీ రఘురాం రెడ్డి సూచించారు.

## సొంత ఖర్చుతో ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నాలుగు బాత్రూంలు కట్టించిన చింతపల్లి వెంకటయ్య గౌడ్.



జులై 23. తరంగాలు ప్రతినిధి
మాడుగుల మండలం కలకొండ గ్రామంలోజనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో చింతపల్లి వెంకటయ్య గౌడ్ తన సొంత ఆర్థిక సాయంతో ప్రాథమిక పాఠశాలలో నాలుగు బాత్రూంలు నిర్మాణాము చేయడం జరిగింది.ఈరోజు బాత్రూంలను ఓపెన్ చేయడం జరిగింది.వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ పాఠశాలలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తేవాలని సొంత ఖర్చులతో పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని. వెంకటయ్య గౌడ్ అన్నారు. ఇంకా రానున్న రోజుల్లో కలకొండ గ్రామ అభివృద్ధికై నేను నాకు తోచిన సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పడం జరిగింది. స్కూల్ హెచ్ఎం మేడం. వెంకటయ్య గౌడ్ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలకొండ గ్రామ బూరెల సుమన్ గౌడ్. బచ్చమోని మల్లేష్ యాదవ్ చింతపల్లి మల్లేష్ గౌడ్. చింతపల్లి నరసింహగౌడ్ తాండ్ర మల్లేష్.డొంకి సాయిలు. మేకల సైదులు.నాయి నినాగేష్. బూరెల శీను. అంబోజు నరసింహ.యాదవ్ శేఖర్. సముద్రాల వెంకటయ్య యాదవ్. పులి సైదులు.గొర్రె హనుమంత్ రెడ్డి. రామ్ రెడ్డి. ఏం డి జహంగీర్. ఎండి జాఫర్. నగరికంటి యాదయ్య. నక్కరకంటి వెంకటయ్య.. నాగిళ్ల మాసయ్య. డొంకి సైదులు.డొంకి రాజు. కావలి బుచ్చిమయ్య. గోరంట్ల వెంకటయ్య. సురేష్. సత్యనారి. మైపాల్ తదితరులు పాల్గొన్నారు

## నూతన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా బాధ్యతలు స్వీకరించిన కె.అనిల్ కుమార్



మహబూబాబాద్, ప్రతినిధి, జులై. 23, ( తరంగాలు)
మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా కె.అనిల్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు.అనంతరం మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ల ను కలిసి పూల మొక్క అందజేశారు.కె.అనిల్ కుమార్ గతంలో హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిగా,మహబూబ్ నగర్,రెవెన్యూ డివిజనల్ అధికారిగాపనిచేశారు.అనంతరం మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి,తాసిల్దార్ రాజేశ్వరరావు,కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్,సునీల్ తదితర సిబ్బంది అనిల్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఏజెన్సీ గ్రామ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిన వేళ

- కంబాలపల్లి నుండి వయా కొంగరిగిద్ద మీదుగా ఊట్ల వరకు ఆర్టీసీ బస్సు సేవలు
- జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్
- బస్సు లోనే గ్రామగ్రామాన పర్యటన.



మహబూబాబాద్,ప్రతినిధి, జూలై.23, (తరంగాలు)
బుధవారం కంబాలపల్లి నుండి ఊట్ల గ్రామానికి వయా కొంగరిగిద్ద మీదుగా ఇప్పటికీ వరకు బస్సు సౌకర్యం లేదు.గత 10 ఏండ్లు గా ఇక్కడి ప్రజలు నానా అవస్థలు పడ్డారు.ఎన్నికల ముందు ఎమ్మెల్యే మురళినాయక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మీ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించి,ఆ బస్సులోనే మీ గ్రామాలకువస్తానని హామీ ఇచ్చాడు.ఇచ్చిన హామీ మేరకు బుధవారం నూతన బస్సు సౌకర్యం కల్పించి,ఇదే బస్సు లో ఆయా గ్రామాల్లోతిరిగారూ. మాటనిలిబెట్టుకు న్నాడని మహిళలు మంగళహారతులు పట్టి కుంకుమబొట్టు ఎట్టిఆశీర్వదిం చారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డి ఎం శివ ప్రసాద్, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఎరువుల ఫిర్యాదుల సెల్ ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జిల్లాలో ఎరువుల కొరత లేదు..కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు
- ఎరువుల సంబంధ ఫిర్యాదులపై టోల్ ఫ్రీ నెం. 1077, సెల్ నెం. 9063211298 లకు కాల్ చేయాలి



ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై 23(తరంగాలు) ఖమ్మం :జిల్లా కేంద్రం,కలెక్టరేట్ లో ఎరువుల ఫిర్యాదు సెల్ ను ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎరువులకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు ఉన్న టోల్ ఫ్రీ నెం.1077, సెల్ నెం.9063211298 లకు కాల్ చేసి, ఫిర్యాదు చేయాలని కలెక్టర్ అన్నారు.ప్రస్తుత వానాకాలం 2025 సీజన్ కు సంబంధించి జిల్లాలో 3 లక్షల 80 వేల 852 ఎకరాల్లో ప్రధాన పంటలైన వరి,ప్రత్తి,అపరాలు,మొక్కజొన్న సాగులో ఉన్నాయన్నారు.వానాకాలం పంట కాలం మొత్తానికి 41 వేల మెట్రిక్ టన్నుల యూరియా, 26 వేల 464 మెట్రిక్ టన్నుల డిఏపి, 20 వేల 857 మెట్రిక్ టన్నుల ఎంఓపి, 88 వేల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్,6 వేల 780 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్పి అవసరమని అంచనా వేసినట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో కావాల్సినంత ఎరువులు అందుబాటులో ఉన్నట్లు,ఎక్కడా ఎరువుల కొరత లేదని కలెక్టర్ తెలిపారు.ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే,అధిక ధరలకు అమ్మకం జరిపితే చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు.రైతులు తమ ఆధార్ కార్డ్ పిఓఎస్ మిషన్ ద్వారా ఎరువులు కొనుగోలు చేయాలన్నారు ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత ఉన్నట్లు గమనిస్తే,అధిక ధరలకు అమ్మకం జరిపితే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాల న్నారు.కలెక్టరేట్ లో రైతుల సౌకర్యార్థం ఎరువుల ఫిర్యాదు సెల్ టోల్ ఫ్రీ నెం. 1077,సెల్ నెం. 9063211298 లకు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు.రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదు కొరకు సెల్ నెం. 8977741771 ని ప్రభుత్వం కేటాయించిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి.



చెన్నారావుపేట జూలై 23 (తరంగాలు)ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య కోరారు. బుధవారం చెన్నారావుపేట తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీకి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్నిఅందిం చారు.ఈసందర్భంగా.ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల అన్ని క్యాడర్ల బదిలీలు, పదోన్నతులు, షెడ్యూల్ ను.తక్షణమేవిడుదలచేయాలన్నారు. ఉపాధ్యాయులఖాళీలనుప దోన్నతులద్వారాభర్తీచేయాలన్నారు
. అన్ని రకాల పెండింగ్ బిల్లులు, పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ ను విడుదల చేయాలన్నారు. సిపిఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలని జీవో నెంబర్ 25 ను సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఆర్.
ఉమా శంకర్, జిల్లా కౌన్సిలర్లు యాకన్న, కొమురయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్



మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం,జులై.23, (తరంగాలు)
ప్రకృతిని ఆరాధిస్తూ గిరిజనులు గొప్పగా పూజించే పండుగ తీజ్ పండుగని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ అన్నారు. తీజ్ ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం బిచ్యానాయక్ తండా లో ఎమ్మెల్యే మురళి నాయక్ పాల్గొని గిరిజనులందరికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.శ్రావణ మాసంలో గిరిజన మహిళలతా కలిసి ఘనంగా నిర్వహించుకునే తీజ్ పండుగ,గిరిజన సాంస్కృతికి, వైభవానికి నిదర్శనమని ఎమ్మెల్యే మురళి నాయక్ తెలిపారు.శ్రావణ మాసంలో వ్యవసాయ పనులు పూర్తి చేసుకున్న తరవాత 9 రోజుల పాటు ఈ తీజ్ పండుగ కుటుంబసభ్యులు అందరూ కలిసి ఘనంగా జరుపుకుంటారని తెలిపారు.ప్రకృతి తమను చల్లగా చూడాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ ఉత్సవాల్లో డిసిసిఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ట్రాన్స్పోర్ట్ డైరెక్టర్ రావుల మురళి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, బండారి వెంకన్న,బండారి దయాకర్, మాజీ ఎంపిటిసి బాలు నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోత్ యాకూబ్, రాములు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ తగాదాలలో బావను హత్య చేసిన బావమరిది



మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం,జులై.23, (తరంగాలు)
భూ తగాదాల విషయంలో భావను హత్య చేసిన సంఘటన బుధవారం కేసముద్రం మండలం ఉప్పరపల్లి లో చోటు చేసుకుంది. కేసముద్రం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారంఉప్పరపల్లి గ్రామ శివారులో భూ తగాదాల విషయంలో కొనుగొండ మల్లేష్ అను వ్యక్తి తన బావ అయిన కంకాల ఉప్పలయ్యను ఇనుప రాడ్ తో కొట్టి చంపాడు. ఇట్టివిషయముపై మరణించిన వ్యక్తి యొక్క భార్య ఆయన కంకాల కోమల,ఇచ్చిన దర్యాప్తు మీద విచారణ చేపట్టనైనదనీ కేసముద్రం ఎస్సై కరుణాకర్ తెలిపారు.

## విద్యాసంస్థల బంధ్ విజయవంతం




పాలేరు ఆర్సీ, 23జూలై (తరంగాలు).
వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్లో భాగంగా కూసుమంచి మండలలో విజయవంతం.
పాలేరు డివిజన్ కూసుమంచి మండల : వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్లో భాగంగా కూసుమంచి మండల కేంద్రం లో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యుడు శీలం ఉమేష్ మాట్లాడుతూ , ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి, ఖాళీగా ఉన్న టీచర్ ఎంఇఓ, డిఇఓ పోస్టలను భర్తీ చేయాలి, కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి, అద్దె భవనాలలో నడుస్తున్న వస్తు గృహాలకు సొంత భవనాలు నిర్మించాలి, విద్యార్థులకు ఆర్టీసీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి, ఎయిడెడ్ పాఠశాలకు పెండింగ్ నిధులు ఇవ్వాలి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ లెక్చరర్ పోస్టు భర్తీ చేయాలి, ఎన్ఇపి 2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి అని ఆయన ప్రభుత్వం ని డిమాండ్ చెసారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ ఎఫ్ ఐ.మండల నాయకులు వేణు ,విశ్వతేజ జ్ఞానేశ్వర్, అభి,శ్యామ్ %ు%పిడిఎస్యు నాయకులు గోపి, సురేష్ పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper



## శ్రీశైలంలో వైభంగా ఆరుద్రోత్సవం

శ్రీశైలం,జూలై23 శ్రీశైలంలో బుధవారం ఆరుద్రోత్సవాన్ని వైభంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. ఆరుద్రోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు వైభవంగా స్వర్ణ రథోత్సవం జరిగింది. వేకువజామున శ్రీమల్లికార్జున స్వామికి అర్చకులు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం నిర్వహించారు. ఉదయం 7.30 గంటలకు స్వర్ణ రథంపై కొలువైన స్వామిఅమ్మ వార్లకు శాస్త్రోక్తంగా పూజలు చేసి అర్చకులు మంగళహారతులు సమర్పించారు. భక్తుల శివ నామస్మరణలు, కళాకారుల నృత్య సందడి నడుమ ఆలయ మాడ వీధుల్లో స్వామిఅమ్మ వార్లకు స్వర్ణ రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డీలర్ల ఖాళీల భర్తీకి డిమాండ్

కామారెడ్డి,జూలై23 పలుచోట్ల రేషన్ షాపులకు డీలర్లు లేక పోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు సన్నబియ్యం సరఫరాతో రేషన్ షాపులకు ప్రజలు వస్తున్నారు. ప్రస్తుతం బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా బియ్యం పంపిణీ చేస్తున్నారు. డీలర్ కూడా బయోమెట్రిక్ పెట్టాలి. ఎవరి పేరిట షాపు ఉందో వారు బయోమెట్రిక్ చేస్తేనే ఆన్‌లైన్ ఓపెన్‌అవుతుంది. ఇన్‌చార్జి ఉన్న గ్రామాలతో పాటు, రెగ్యులర్‌గా ఉన్న గ్రామాల్లో ఒకే వ్యక్తి బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా బియ్యం పంపిణీకి ఆలస్యం అవుతోంది. ఇన్‌చార్జి ఉన్న షాపుల్లో 2, 3 రోజుల్లో బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈ రోజుల్లో ఎవరైనా లబ్దిదారులు లేకపోతే రేషన్‌తీసుకునే విలులేదు. స్థానికంగా డీలర్ ఉంటే ఉదయం, సాయంత్రం లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేస్తారు. ఇటీవల పలు గ్రామాల ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే రంగంలోకి దిగి ఖాళీల భర్తీకి పూనుకున్నారు. గ్రామాల్లో ఏళ్ల తరబడి ఈ సమస్య ఉండగా..లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇన్‌చార్జి డీలర్లతోనే నెట్టుకొస్తుండగా..వెంటనే భర్తీ చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం 489 మంది డీలర్లు ఉన్నారు. గతంలో నియమాకమయిన డీలర్ చనిపోవటం, కొందరు వివిధ కారణాలతో వదిలేయటం, అక్రమాలకు పాల్పడిన దృష్ట్యా కొందరిని గతంలో తొలగించటంతో ఖాళీలు ఏర్పడ్డాయి. స్థానికులు పలుమార్లు డీలర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదు.

## శ్రీశైలానికి పెరిగిన వరద ఉధృతి

### కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి



శ్రీశైలం,జూలై23 ఎగువ ప్రాంతాల నుంచి చేరుతున్న వరద నీటి కారణంగా శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి పెరుగుతోంది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వరద వచ్చి డ్యామ్‌లో చేరుతున్నది. ప్రస్తుతం జలాశయానికి 91,812 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. ఇక అవుట్ ఫ్లో 1,14,709 క్యూసెక్కులుగా నమోదైంది. ఒక స్పిల్ వే గేట్ ఎత్తి 27,52 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20 వేల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. ఎడమ గట్టు-, కుడిగట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. ఎడమగట్టు- నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- నుంచి 31,870 క్యూసెక్కులు వరద దిగువకు వెళుతున్నది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 883.80 అడుగుల మేర నీరుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 215.80 టీ-ఎంసీలు కాగా, ప్రస్తుతం 208.72 టీ-ఎంసీల మేర నిల్వ ఉందని అధికారులు తెలిపారు. అయితే, ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాలతోపాటు- ఎగువ ప్రాంతాల్లో వానలు దంచికొడుతున్నాయి. వర్షాలు ఇలాగే కొనసాగితే కృష్ణా నదికి వరద ఇంకా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## ఐపిఎస్ సంజయ్‌కు బెయిల్ కేసు




న్యూఢిల్లీ,జూలై23: ఏపీకి చెందిన ఐపీఎస్ అధికారి సంజయ్ ముందస్తు బెయిల్‌కు 49 పేజీలతో రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇవ్వడంపై సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ సమయంలోనే ఉన్నత న్యాయస్థానం మొత్తం కేసు విచారణ, 'మినీ ట్రయల్' జరిపినట్లు ఉందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అగ్నిమాపకదళం డీజీగా సంజయ్ అవినీతికి పాల్పడ్డారంటూ దాఖలైన కేసులో ఏపీ హైకోర్టు గతంలో ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. అవినీతి జరిగినట్లు- స్పష్టంగా కనిపిస్తున్నా వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా సంజయ్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చిందని ఏపీ ప్రభుత్వం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదించారు. 49 పేజీలతో ముందస్తు బెయిల్ తీర్పు ఇవ్వడాన్ని చూసి ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ.. కేసుకు సంబంధించిన ఒప్పంద పత్రం, ఇన్వాయిస్‌లను సమర్పించాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 30కి వాయిదా వేసింది.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో 200కోట్లమందిమహిళలకు ఉచితబస్సుసౌకర్యం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

జులై 23 తరంగాలు ప్రతినిధి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీలో 200 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణం చేశారనికల్వకుర్తి ఎమ్మెల్యే,కసిరెడ్డి నారాయణరెడ్డితెలిపారు. మహిళల ఉచిత ప్రయాణ ఖర్చు 6700 కోట్లని తెలిపారు. విజయ వంతంగా కొనసాగుతున్న మహాలక్ష్మీ పథకం అమలులో భాగంగా నేడు (బుధవారం) రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టిసి డిపోలతోపాటు 341బస్ స్టేష న్లలో సంబురాలు, ప్రత్యేకకార్యక్రమాలునిం ర్వహించాలనిరాష్ట్రప్రభుత్వంపిలుపునిచ్చినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేసిన మొట్టమొదటి మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమ లవుతుందన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని.6700 కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు.ఆర్టీసికి మహిళా ప్రయాణికుల రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుందన్నారు. సంస్థలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నూతన బస్సుల కొనుగోలు చేస్తూ మహాలక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసి డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్ లు, ఇతర సిబ్బంది, అధికారులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్ అభి నందించారనీ ఎమ్మెల్యే గుర్తు చేశారు.సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల భద్రత,ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా మహిళా సాధికారత దిశగా అడుగులు వడుతున్నాయని.. దూర ప్రాంత ప్రజలు కూడా నిత్యం నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తూఆర్టీసీ వృద్ధి సాధించడంఅభినందనీయమన్నారు.ప్రతి మహిళా



నెలకు 45 వేల వరకు ఉచితప్రయాణంద్వారాఆ దాచేసుకుంటూన్నారని ఎమ్మెల్యే తెలిపారు.ప్రయాణం పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్సు డిపోలు, 341 బస్ స్టేషన్లలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా ఆర్టీసీ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ పిలుపునిచ్చినట్టు తెలిపారు. అందులో భాగంగా బస్ స్టేషన్లు, డిపోలు మొదలైన వాటిలో బ్యానర్ల ప్రదర్శన చేయాలని.అన్ని డిపోల్లో ముఖ్యమైన బస్ స్టేషన్లలో సమావేశాలుని ర్వహించనున్నట్టు తెలిపారు.ఈ సంబురాల కార్యక్రమాల్లో స్థానిక ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు సమావేశానికిఆహ్వానించాలని.మహిళాప్రయాణీకు లతోపాటు ప్రయాణికుల ప్రసంగాలను ఏర్పాటు చేయడం కూరగాయల విక్రేతలు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాఠశాల,కళాశాలవిద్యార్థులు, వ్యాపార మహిళలు, పట్టణ ఆసుపత్రులకు మెరుగైన చికిత్స కోసం వెళ్లే మహిళలు, యాత్రికులు వంటి వివిధ వర్గాలకు చెందిన వారు తమ ప్రసంగాలలో తమ ప్రయాణ అనుభవాలనుపంచుకోవాలన్నారు. డిపోలు, ముఖ్యమైన బస్ స్టేషన్లలో మహిళా ప్రయాణికులను శాలువా, బహుమతితో సత్కరించనున్నట్టు తెలిపారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై పాఠశాల, కళాశాల విద్యార్థులకు



వ్యాస రచన, రంగోలి, చిత్రలేఖనం పోటీలనునిర్వహించాలన్నారుపుస్తకాలు,వాటర్ బాటిళ్లు, పెన్ సెట్లు మొదలైన బహుమతులతో 5 మంది బహుమతి గ్రహీతలను సత్కరించాలని సూచించారు. పథకం విజయవంతానికి దోహదపడిన ప్రతి డిపోలోని 5 మంది ఉత్తమ డ్రైవర్లు, 5 మంది ఉత్తమ కండక్టర్లతో పాటు ట్రాఫిక్ గైడ్లు, భద్రతా సిబ్బందిని సత్కరించాలని అధికారులను ఆదేశించారు.

18 నెలల ప్రజా పాలనలో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటిందని.ఆడబిడ్డల ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగాకొ నసాగుతుండటం ఆనందంగా ఉందని అన్నారు.ఈ పథకంలో లబ్దిదారులైన ప్రతి ఆడబిడ్డకు నా అభినందనలు.ఈ పథకాన్ని దిగ్విజయంగా అమలుచేయడంలోభాగస్వాములైన.ఆర్టీసీకార్మికుల ు,సిబ్బంది, యాజమాన్యానికి ప్రత్యేకఅభినందనలుతెలియజేశారు.

## మధ్యహ్నానికే పాఠశాలకి తాళం వేసిన పంతుళ్లు

- గుట్టుగా సంతకాలు పెట్టి ఇంటిబాట పట్టిన వైనం.
- ఆగమవుతున్న విద్యార్థుల భవిష్యత్.
- చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకుల డిమాండ్.

పాలేరు ఆర్సీ,23జూలై (తరంగాలు)

విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యను భ్రష్టుపట్టిస్తున్నారు. ప్రజా ప్రభుత్వంలో నైనా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుదేమోనని భావించిన విద్యార్థులకి ప్రభుత్వ విద్య అందని ద్రాక్షగా మారింది.కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మాత్రం ఇష్టారాజ్యంగా ఎలాంటి అనుమతి లేకుండానే బుధవారం మధ్యాహ్నానికే బడికి తాళం వేసి ఎంచక్కా ఇంటి బాటపట్టారు.ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సింది పోయి సొంత పనుల కోసం ఏకంగా పాఠశాలను మూసి వేశారు.సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ మౌళిక వసతులను కల్పిస్తుంటే ఉపాద్యాయులు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు.రాష్ట్ర విద్యా శాఖ కమీషనర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటన కి వచ్చిన రోజే ఉపాధ్యాయులు బడి ఎగ్గొట్టడం సర్వత్రా చర్చనీయాంశం అయింది.

గాడి తప్పిన ప్రభుత్వ ఉపాధ్యాయులు



సాధారణంగా విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరవుతారు. కానీ,పిల్లి కళ్ళుమూసుకుని పాలు తాగుతూ తనని ఎవరూ చూడటం లేదన్న చందంగా సదరు ఉపాధ్యాయులే విధులకి హాజరైనట్లుగా ఉపాధ్యాయుల హాజరు పట్టికలో సంతకాలు పెట్టుకుని,ఆపై నిబంధనలకి విరుద్ధంగా గుట్టుగా పాఠశాలకు తాళం వేసి విధులకు డుమ్మా కొట్టడం గమనార్హం.సమాజంలో గౌరవ ప్రదమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వీరి వైఖరి ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెచ్చేలా మారింది.కొందరు ఉపాధ్యాయులు క్రమశిక్షణతో సన్మార్గంలో నడుస్తూ తరగతి గది నాలుగు గోడల మధ్య దేశ భవిష్యత్ ను తీర్చిదిద్దుతుంటే గాడి తప్పిన నాయకన్ గూడెం ఉపాధ్యాయులు దేశ భవిష్యత్ ను ఎలా రూపు దిద్దుతారనే ప్రశ్నకి సమాధానం దొరకక అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది.ప్రభుత్వం నుండి నెల నెలా వచ్చే ఐదంకెల వేతనం పై ఉన్న శ్రద్ధ విధుల పట్ల,విద్యార్థుల భవిష్యత్ పై లేకపోవడం




శోచనీయం.సమాజంలో ఆదర్శంగా ఉండాల్సిన ఉపాధ్యాయులు బాద్యతరాహిత్యంతో అడ్డదారిలో బడులు ఎగ్గొట్టడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### బడికి తాళం వేయడం ప్రభుత్వ వ్యతిరేక చర్య:బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

ఉపాధ్యాయుల వ్యక్తిగత అవసరాల కోసం మధ్యాహ్నానికే పాఠశాలకి తాళం వేయడం ప్రభుత్వ వ్యతిరేక చర్య అని బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి ఆరోపించారు.

పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల పట్ల ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు.ఈ విషయం పై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.లేని యెడల జిల్లా కలెక్టర్,విద్యాశాఖ కమీషనర్ కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## నటుడు రానాకు ఇడి మరోమారు నోటీసులు

హైదరాబాద్,జూలై23 ఇడి రానాకు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఆగస్టు 11వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. కాగా, రానాతో పాటు నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మిలకు కూడా ఇడి నోటీసులు ఇచ్చింది. ప్రకాశ్ రాజ్ జూలై 30న, విజయ్ ఆగస్టు 6న, లక్ష్మి ఆగస్టు 13న విచారణకు రావాలని స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్‌ల కేసులో విచారణకు హాజరయ్యేందుకు గడువు కావాలంటూ సినీ నటుడు రానా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను కోరిన సంగతి తెలిసిందే. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు నిర్వాహకులు ఇచ్చిన పారితోషికానికి సంబంధించి మనీలాండరింగ్ జరిగిందనే అనుమానంతో ఈడీ దర్యాప్తు చేస్తోంది. బుధవారం రానా ఈడీ ఎదుట హాజరుకావాల్సి ఉంది. ముందస్తు కార్యక్రమాలు, షూటింగ్‌ల వల్ల బుధవారం విచారణకు హాజరు కాలేనని, తనకు కొంత గడువు కావాలని రానా.. ఈడీని కోరారు. ఆయన చేసిన అభ్యర్థనపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు స్పందించారు. ఆగస్టు 11న కచ్చితంగా విచారణకు రావాలంటూ తెలిపారు.




# ఇండియా-యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం..

భారత్-యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మరొకొన్ని గంటల్లో పూర్తి కాబోతోంది. ప్రధాని మోదీ తన ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా గురువారం నాడు ఈ ఒప్పందంపై సంతకం చేయబోతున్నారు. ఇరు దేశాల మధ్య ఇది సమగ్రా ఆర్థిక, వాణిజ్య ఒప్పందంగా నిలవబోతోంది.: ఇండియా-యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం.. ఎవరికి లాభం?భారత్-యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (%ఖీతీవవ ుతీaసవ ూస్త్రతీవవవఎవత్%) మరొకొన్ని గంటల్లో పూర్తి కాబోతోంది. ప్రధాని మోదీ (%ూవీ వీశీఛఱ%) తన ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా గురువారం నాడు ఈ ఒప్పందంపై సంతకం చేయబోతున్నారు. ఇరు దేశాల మధ్య ఇది సమగ్రా ఆర్థిక, వాణిజ్య ఒప్పందంగా నిలవబోతోంది. 2030 నాటికి ఈ రెండు దేశాల మధ్య వాణిజ్యాన్ని 120 బిలియన్ డాలర్లకు పెంచాలని నిర్ణయించుకున్నారు.



# రూ. 1654 కోట్ల ఉల్లంఘన, మింత్రా ఫ్యాషన్స్ సంస్థపై ED కేసు

భారతీయ ఫ్యాషన్ ఈ-కామర్స్ కంపెనీ మింత్రా వార్తల్లోకెక్కింది. మింత్రా దాని అనుబంధ కంపెనీలు, ఇంకా సంస్థ డైరెక్టర్లపై రూ.1,654. 35 కోట్ల విలువైన ఆరోపణలు వచ్చాయి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను ఉల్లంఘిం చినందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మింత్రా పై కేసు నమోదు చేసింది.మింత్రా డిజైన్స్ ప్రైవేట్ లిమిటెడ్, దాని సంబంధిత సంస్థలు మల్టీ-బ్రాండ్ రిటైల్ ట్రేడింగ్ )లో నిమగ్నమై ఉన్నాయన్న ఈడీ, అయితే, సదరు సంస్థ భారతదేశ %ఖీణ×% విధానాన్ని ఉల్లంఘించి, 'హోల్‌సేల్ క్యాష్ అండ్ క్యారీ' మోడల్ కింద పనిచేస్తున్నట్లు ఈడీ చెప్పింది. దీంతో మింత్రా బెంగళూరు జోనల్ కార్యాల యంలో కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు సంస్థ ఈడీ ఒక ప్రకటనలో తెలిపింది. హోల్‌సేల్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నామనే నెపంతో మింత్రా రూ. 1,654.35 కోట్ల విలువైన %ఖీణ×%ని పొందిందని ఈడీ చెబుతోంది. అయితే, స్టాక్ లో అధికభాగాన్ని ప్రత్యేకంగా %వీ/೦% వెక్టర్ ఈ-కామర్స్ ప్రైవేట్ లిమిటెడ్(అదే సంస్థకు చెందిన కంపెనీ)కు విక్రయించినట్లు పేర్కొంది. ఆ తర్వాత వస్తువులను రిటైల్ వినియోగదారులకు అమ్మినట్టు వెల్లడించింది.ఉద్దేశపూర్వకంగా మింత్రా ఇంకా, వెక్టర్ సంస్థలు (బిజినెస్ టు కస్టమర్) లావాదేవీలను (బిజినెస్ టు బిజినెస్)గా విభజించి, తరువాత వెక్టర్ ఇంకా, రిటైల్ వినియోగదారుల మధ్య మోడల్‌ను అమలు చేశారని తెలిపి ంది. ఇది నిబంధనల ప్రకారం విదేశీ-బ్రాండ్ రిటైల్‌పై ఉన్న పరిమితులను ఉల్లంఘించడమేనని దర్యాప్తు ఏజెన్సీ చెప్పుకొచ్చింది.అంతేకాకుండా, ఏప్రిల్ 1, 2010 - అక్టోబర్ 1, 2010 నాటి %ఖీణ×% విధాన సవరణల ప్రకారం, హోల్‌సేల్ మోడల్







కింద పనిచేసే కంపెనీలు, తమ వస్తువులను సంబంధిత గ్రూప్ కంపెనీలకు 25% వరకు మాత్రమే విక్రయించడానికి అనుమతి ఉంది. అయితే, మింత్రా తన అమ్మకాలలో 100 శాతం వెక్టర్ ఇ-కామర్స్‌కు చేసింది. తద్వారా ఈ పరిమితిని ఉల్లంఘించిందని %జుణ% తెలిపింది. తద్వారా మింత్రా డిజైన్స్ ప్రైవేట్ లిమిటెడ్, దాని అనుబంధ కంపెనీలు 1999 లోని సెక్షన్ 6(3)కన్సాలిడేటెడ్ దీంతో సదరు సంస్థలపై లోని సెక్షన్ 16(3) కింద తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామంది. అయితే, ఈ విషయంపై మింత్రా ఇంకా స్పందించలేదు. కాగా, ఈడీ తాజా చర్య భారత ఇ-కామర్స్ రంగంపై పెరుగుతున్న నియంత్రణను తెలియజేస్తోంది.

# కళానిధి మారన్, కేఎఎల్ ఎయిర్‌వేస్‌లకు సుప్రీంకోర్టు షాక్..

సుప్రీంకోర్టు తాజాగా వెలువరించిన తీర్పుతో కళానిధి మారన్ నేతృత్వంలోని కేఎఎల్ ఎయిర్‌వేస్‌కు గట్టి షాక్ తగిలింది. స్పైస్‌జెట్ ఎయిర్‌లైన్స్‌పై రూ.1300 కోట్ల నష్టపరిహారం కోరుతూ దాఖలు చేసిన అప్పీల్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది: కళానిధి మారన్, కేఎఎల్ ఎయిర్‌వేస్‌లకు సుప్రీంకోర్టు షాక్.. రూ.1300 కోట్ల నష్టపరిహారంసుప్రీంకోర్టు జూలై 23, 2025న ఇచ్చిన తీర్పుతో కళానిధి మారన్ ఆధ్వర్యంలోని కేఎఎల్ ఎయిర్‌వేస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. స్పైస్‌జెట్ ఎయిర్‌లైన్స్‌పై రూ.1300 కోట్ల నష్టపరిహారం కోరుతూ కేఎఎల్ ఎయిర్‌వేస్ దాఖలు చేసిన అప్పీల్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పు ఢిల్లీ హైకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను సమర్థించింది. ఢిల్లీ హైకోర్టు మే 23, 2024న కేఎఎల్ ఎయిర్‌వేస్ క్లెయిమ్‌ను




పక్కా ప్రణాళికతో కూడిన జూదం అని, వాస్తవాలను ఉద్దేశపూర్వకంగా దాచడం జరిగిందని పేర్కొంటూ తిరస్కరించింది. మారన్‌కు మరోసారి నిరాశ కళానిధి మారన్, స్పైస్‌జెట్ మధ్య 2015 నుంచి ప్రమోటర్ల వివాదం నడుస్తోంది. ఈ వివాదం స్పైస్‌జెట్‌లో మారన్ యాజమాన్య హక్కులు, షేర్ల బదిలీ, ఆర్థిక లావాదేవీల చుట్టూ తిరుగుతోంది. ఆ క్రమంలోనే కేఎఎల్ ఎయిర్‌వేస్, స్పైస్‌జెట్‌పై రూ.1300 కోట్ల నష్టపరిహారం కోరుతూ ఢిల్లీ హైకోర్టులో కేసు వేసింది. అయితే, ఈ క్లెయిమ్‌ను హైకోర్టు తిరస్కరించడంతో, మారన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# పల్లీలను ఎల్లప్పుడూ నీటిలో నానబెట్టిన తరువాతే తినాలి.. ఎందుకంటే..?



పల్లీలను మనం రోజూ వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. ఉదయం చేసి తినే ఇడ్లీ, దోశ వంటి బ్రేక్ ఫాస్ట్‌లకు చట్నీగా పల్లీలతో చేసే వంటలను తింటుంటాం. పల్లీలతో స్వీట్లు కూడా తయారు చేస్తారు. మసాలా వంటకాల్లోనూ వీటి వాడకం ఎక్కువే. అయితే చాలా మంది పల్లీలను నేరుగా అలాగే తింటుంటారు. కానీ వీటిని నీటిలో నానబెట్టిన తరువాతే తినాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పల్లీల్లో ఫైటిక్ యాసిడ్ ఉంటుంది. అందువల్ల పల్లీలను నేరుగా అలాగే తింటే ఇది మనం తినే ఆహారంలో ఉండే ఇతర పోషకాలతో కలిసి వాటిని బయటకు పంపుతుంది. దీంతో మనకు పోషకాలు లభించవు. పోషకాహార లోపం ఏర్పడుతుంది. కనుక ఫైటిక్ యాసిడ్ ప్రభావం తగ్గించాలంటే పల్లీలను ఎల్లప్పుడూ నీటిలో నానబెట్టిన తరువాతే తినాలి. ఇలా తింటే ఫైటిక్ యాసిడ్ చాలా తక్కువగా ఉంటుంది కనుక అది ఇతర పోషకాలపై ప్రభావం చూపలేదు. దీంతో పోషకాలను కోల్పోకుండా జాగ్రత్త పడవచ్చు.

**పోషకాలు అధికం..**

రోజూ ఒక కప్పు మోతాదులో పల్లీలను నీటిలో నానబెట్టి తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పల్లీలను నానబెట్టి తినడం వల్ల ఎన్నో పోషకాలు లభిస్తాయి. 100 గ్రాముల నానబెట్టిన పల్లీలను తింటే సుమారుగా 587 క్యాలరీల శక్తి లభిస్తుంది. ప్రోటీన్లు 26 గ్రాములు, ఆరోగ్యకరమైన కొవ్వులు 50 గ్రాములు, పిండి పదార్థాలు 16 గ్రాములు, ఫైబర్ 8.5 గ్రాములు, విటమిన్లు బి3, బి9, బి1, బి6, బి5, ఇ, మెగ్నిషియం, ఫాస్ఫరస్, పొటాషియం, జింక్, ఐరన్, కాపర్, మాంగనీస్, సెలీనియం వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. అందువల్ల పల్లీలను రోజూ తింటే పోషకాహార లోపం ఏర్పడదు. శరీరానికి పోషణ లభిస్తుంది.

**జీర్ణ సమస్యలకు..**

పల్లీలను నీటిలో నానబెట్టి తినడం వల్ల సులభంగా జీర్ణం అవుతాయి. పలు పోషకాలను శరీరం సులభంగా శోషించుకుంటుంది. పల్లీలను వేయించి తినకూడదు. క్యాలరీలు అధికంగా చేరి బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. పల్లీలను తినడం వల్ల జీర్ణశక్తి మెరుగు పడుతుంది. పల్లీలలో ఉండే ఫైబర్ కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గిస్తుంది. మలబద్దకం నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. పల్లీలను తినడం వల్ల శరీరం మనం తినే ఆహారంలో ఉండే ఐరన్, జింక్, మెగ్నిషియం, క్యాల్షియం వంటి పోషకాలను సులభంగా శోషించుకుంటుంది. పల్లీలలో వృక్ష సంబంధ ప్రోటీన్లు ఉంటాయి. ఇవి కండరాలకు మరమ్మత్తులు చేస్తాయి. కండరాల నిర్మాణానికి దోహదపడతాయి.

# పల్లీలను ఎల్లప్పుడూ నీటిలో నానబెట్టిన తరువాతే తినాలి.. ఎందుకంటే..?





పల్లీలను మనం రోజూ వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. ఉదయం చేసి తినే ఇడ్లీ, దోశ వంటి బ్రేక్ ఫాస్ట్‌లకు చట్నీగా పల్లీలతో చేసే వంటలను తింటుంటాం. పల్లీలతో స్వీట్లు కూడా తయారు చేస్తారు. మసాలా వంటకాల్లోనూ వీటి వాడకం ఎక్కువే. అయితే చాలా మంది పల్లీలను నేరుగా అలాగే తింటుంటారు. కానీ వీటిని నీటిలో నానబెట్టిన తరువాతే తినాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పల్లీల్లో ఫైటిక్ యాసిడ్ ఉంటుంది. అందువల్ల పల్లీలను నేరుగా అలాగే తింటే ఇది మనం తినే ఆహారంలో ఉండే ఇతర పోషకాలతో కలిసి వాటిని బయటకు పంపుతుంది. దీంతో మనకు పోషకాలు లభించవు. పోషకాహార లోపం ఏర్పడుతుంది. కనుక ఫైటిక్ యాసిడ్ ప్రభావం తగ్గించాలంటే పల్లీలను ఎల్లప్పుడూ నీటిలో నానబెట్టిన తరువాతే తినాలి. ఇలా తింటే ఫైటిక్ యాసిడ్ చాలా తక్కువగా ఉంటుంది కనుక అది ఇతర పోషకాలపై ప్రభావం చూపలేదు. దీంతో పోషకాలను కోల్పోకుండా జాగ్రత్త పడవచ్చు.

**పోషకాలు అధికం..**

రోజూ ఒక కప్పు మోతాదులో పల్లీలను నీటిలో నానబెట్టి తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పల్లీలను నానబెట్టి తినడం వల్ల ఎన్నో పోషకాలు లభిస్తాయి. 100 గ్రాముల నానబెట్టిన పల్లీలను తింటే సుమారుగా 587 క్యాలరీల శక్తి లభిస్తుంది. ప్రోటీన్లు 26 గ్రాములు, ఆరోగ్యకరమైన కొవ్వులు 50 గ్రాములు, పిండి పదార్థాలు 16 గ్రాములు, ఫైబర్ 8.5 గ్రాములు, విటమిన్లు బి3, బి9, బి1, బి6, బి5, ఇ, మెగ్నిషియం, ఫాస్ఫరస్, పొటాషియం, జింక్, ఐరన్, కాపర్, మాంగనీస్, సెలీనియం వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. అందువల్ల పల్లీలను రోజూ తింటే పోషకాహార లోపం ఏర్పడదు. శరీరానికి పోషణ లభిస్తుంది.

**జీర్ణ సమస్యలకు..**

పల్లీలను నీటిలో నానబెట్టి తినడం వల్ల సులభంగా జీర్ణం అవుతాయి. పలు పోషకాలను శరీరం సులభంగా శోషించుకుంటుంది. పల్లీలను వేయించి తినకూడదు. క్యాలరీలు అధికంగా చేరి బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. పల్లీలను తినడం వల్ల జీర్ణశక్తి మెరుగు పడుతుంది. పల్లీలలో ఉండే ఫైబర్ కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గిస్తుంది. మలబద్దకం నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. పల్లీలను తినడం వల్ల శరీరం మనం తినే ఆహారంలో ఉండే ఐరన్, జింక్, మెగ్నిషియం, క్యాల్షియం వంటి పోషకాలను సులభంగా శోషించుకుంటుంది. పల్లీలలో వృక్ష సంబంధ ప్రోటీన్లు ఉంటాయి. ఇవి కండరాలకు మరమ్మత్తులు చేస్తాయి. కండరాల నిర్మాణానికి దోహదపడతాయి. దీంతో శరీర శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. దృఢంగా, ఆరోగ్యంగా ఉంటారు.

**గుండె ఆరోగ్యానికి..**

పల్లీలలో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా గుండె పనితీరు మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. పల్లీలలో ఉండే ఫైబర్ వల్ల వీటిని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. పొట్ట నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. పల్లీలను తింటే క్యాలరీలు అధికంగా లభిస్తాయి. అయినప్పటికీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. అందువల్ల పల్లీలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా వీటిల్లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్ తగ్గేలా చేస్తాయి. దీంతో డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. షుగర్ ఉన్నవారు పల్లీలను తింటుంటే షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఇలా రోజూ నీటిలో నానబెట్టిన పల్లీలను తింటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

# హాట్‌కేకుల్లా అమ్ముడైన హరిహర వీరమల్లు టిక్కెట్లు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన పిరియాడికల్ యాక్షన్ చిత్రం హరిహర వీరమల్లు మరికొన్ని గంటల్లో థియేటర్స్ లో అడుగుపెడుతోంది. ఈ సినిమా అడ్వాన్స్ సేల్స్‌లో దూసుకెళ్తోంది..నైజాం ఏరియాలో నేటి నుండి అన్ని షోస్ కు అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా హౌస్ ఫుల్స్ తో దూసుకెళ్తోంది. ఇక ఈ సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో రాత్రి 9.30 గంటలకు ప్రీమియర్స్ వేయబోతున్నారు. ఏపీలో ఇప్పటికి బుకింగ్స్ ఓపెన్ చేయగా సోల్డ్ అవుట్ అయ్యాయి. కానీ నైజాం లో పంపిణీదారులకు, ఎగ్జిబిటర్స్ కు మధ్య చిన్న తకరారు నడుస్తోంది. దాంతో ప్రీమియర్స్ బుకింగ్స్ ఓపెన్ చేయలేదు. అయితే ఇప్పుడు ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడింది. హైదరాబాద్ లోని సింగిల్ స్క్రీన్స్‌కు సంబందించి బుకింగ్స్ ఓపెన్ చేసారు. కానీ ఇలా ఓపెన్ చేయడం అలా నిమిషాలలోనే టికెట్స్ బుక్ అవడం జరిగాయి. ఒక రకంగా చెప్పాలంటే పవర్ స్టార్ సినిమా అందరి కంటే ముందే చూసేయాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టికెట్స్ హాట్ కేకుల్లా బుక్ అవుతున్నాయి. ఇప్పటివరకు కేవలం అడ్వాన్స్ బుకింగ్స్ లోనే వరల్డ్ వైడ్ గా రూ. 29.5 కోట్లు- రాబట్టింది. ఇందులో కేవలం పాన్ ఇండియా వారీగా 4,388 షోస్ కు గాను రూ. 18.11 కోట్లతో 40.04శాతం ఆక్యుపెన్సీ రాబట్టింది.

# 20 ఏళ్లకెరీర్‌లో ఎంతో నేర్చుకున్నా

సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రెజీనా. ఆమె పరిశ్రమకు వచ్చి 20 ఏళ్లు అయిన సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. 20 ఏళ్ల కెరీర్‌ను మైలురాయిగా ఎందుకు చూస్తారో అర్థమైందన్నారు. కానీ, తాను కొన్ని విషయాల్లో అగ్రస్థానంలో లేనన్నారు. కొన్నేళ్లుగా వరుసగా తెరపై కనిపించనప్పటికీ 20 ఏళ్లంటే చాలా పెద్ద విషయమని చెప్పారు.

గతంలో ఓమారు సంవత్సరంలో నాకు పని చేయాలనిపించలేదు. యాక్టింగ్ మానేయాలనుకున్నాను. అంగీకరించిన ప్రాజెక్ట్‌లు పూర్తి చేశాను. 2018 నుంచి అవకాశాలు వరుస పెట్టాయి. ఒకేతరహా పాత్రల్లో నటించకూడదని నిర్ణయించుకున్నాను. టాలీవుడ్‌లోకి వెళ్లిన తొలినాళ్లలో ఉదయం 6 గంటలకే నాకు డైలాగులు తెచ్చి ఇచ్చేవారు. అప్పుడు నాకు తెలుగు రాదు. దీంతో ఎంతో కష్టపడాల్సి వచ్చింది. అన్ని డైలాగులు కంఠస్థం చేశాను. భావోద్వేగాలను అర్థం చేసుకున్నాను. లైన్ టూ లైన్ నేర్చుకోవడం ప్రాక్టీస్ చేశా. ఇప్పుడు తెలుగు బాగా మాట్లాడగలను. నాకు సినీ నేపథ్యం లేదు. ఇండస్ట్రీకి రావాలనుకున్నప్పుడు నటించి, ఇంటికి వచ్చేయడమే అని భావించాను. కానీ, కాలం గడిచేకొద్దీ పీఆర్‌లు, సోషల్ మీడియా ప్రాధాన్యం గురించి అర్థమైంది. నేను వీటికి చాలా రోజులు దూరంగా ఉన్నాను. నా నటనను చూసి అవకాశం ఇవ్వాలి కానీ, పబ్లిసిటీ చూసి కాదని అనుకున్నాను. కానీ, ఇప్పుడు సోషల్ మీడియా ద్వారానే నా పనిని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్తున్నాను' అని చెప్పారు.





# హరిహర వీరమల్లు కథపై అప్పుడే అంచనాలు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ వెండితెర ఆగమనానికి మరెంతో టైమ్ లేదు. హరిహర వీరమల్లు ప్రీమియర్స్ తో రిలీజ్ కాబోతోంది. అందుకు సంబంధించి బుకింగ్స్ ఓపెన్ చేయగా హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. అయితే అసలు ఈ సినిమా ఇండస్ట్రీ ఇన్ సైడ్ టాక్ ఏంటి ఎలా ఉందని ఈలోగానే కొందరు ఆరాలు స్టార్ట్ చేసారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం హరిహర వీరమల్లు టాక్ ఎలా ఉందంటే.. క్రిష్ జాగర్లమూడి రాసిన ఈ సినిమా కథ చాలా బాగుందట. కోహినూర్ డైమండ్ చుట్టూ తిరిగే ఈ కథను క్రిష్ అలాగే ఏ ఎం జ్యోతికృష్ణ అద్భుతంగా తెరకెక్కించారట. పవర్ స్టార్ ఎంట్రీ సీన్ చాలా బాగుంటుందని ఫ్యాన్స్ కు ట్రీట్ ఇస్తుందని టాక్. అయితే సినిమాలో ఎక్కువ క్యారెక్టర్స్ ఉండడం వలన పాత్రల పరిచయానికి కాస్త ఎక్కువ -టైమ్ తీసుకున్నారని అక్కడ కాస్త స్లో అవుతుందని, యాక్షన్ ఎపిసోడ్స్ సూపర్ గా ఉంటయట. ఇక ఇంటర్వెల్ ఎపిసోడ్ భారీగా ఉంటుందని తెలుస్తోంది. ప్రతి బ్లాక్ ఫ్యాన్స్ కు గూస్ బమ్స్ ఇస్తుందట. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈజ్ తో చాలా బాగా చేసాడని, ఎలివేషన్స్ కూడా ఎక్కువగా ఉన్నాయి. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న ఫ్యాన్స్ కు పవర్ స్టార్ ఫ్యూర్ ఫ్యాన్స్ స్టఫ్ ఇవ్వబోతున్నాడని సమాచారం అందుతోంది. మరి హరహర ఎలా ఉండబోతున్నాడు



# షెడ్యూల్ ప్రకారమే మిరాయ్' విడుదల

హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్నాడు యువ నటుడు తేజసజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా నటిస్తున్న మరో పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో ఢిల్లీ భామ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. సినిమా కోసం ఎదురుచూస్తున్న వారి కోసం మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ వైబ్ ఉంది అప్‌డేట్ అందించారు. వైబ్ ఉంది అంటూ సాగే మెలోడీ ట్రాక్‌ను జులై 26న తెలుగుతోపాటు- పలు ప్రధాన భాషల్లో విడుదల చేయనున్నట్టు- ప్రకటించారు. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తేజ సజ్జా, రితికా నాయక్ రొమాంటిక్ ఫోజులో ఉండటం చూడొచ్చు. మిరాయి అనుకున్న షెడ్యూల్ ప్రకారమే 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో విడుదల కానున్నట్టు- ప్రకటించి సినిమా వాయిదా పుకార్లకు చెక్ పెట్టారు మేకర్స్. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు.

# ఛత్రపతి ప్రాజెక్టును రద్దు చేసుకున్నాం: అమిత్ రాయ్



మరాఠా చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ బయోపిక్‌లో బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌కు అమిత్ రాయ్ దర్శకత్వం వహించబోతున్నట్లు- బాలీవుడ్ మీడియాలో పలు కథనాలు వెల్లడయ్యాయి. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ రద్దయినట్లు దర్శకుడు అమిత్ రాయ్ ప్రకటించాడు. ఈ ప్రాజెక్ట్ నిలిచిపోవడానికి గల ఖచ్చితమైన కారణాలను ఆయన వెల్లడించనప్పటికీ, బాలీవుడ్ పరిశ్రమపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమ క్రూరమైందని విమర్శించారు. పరిశ్రమలో జరిగిన అనుభవం తనకు ఒక పాఠం నేర్పించిందని, అందుకే తన తదుపరి చిత్రాన్ని తానే నిర్మించుకోవాలని నిర్ణయించుకున్నానని అమిత్ రాయ్ తెలిపారు.